# మహిళా అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం


మందస: మహిళా సంఘాల ప్రతినిధులకు చెక్కు అందజేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- మందసలో ఆసరా సంబరాలు

మందస:

మహిళల సాధికారితే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మందస పట్టణంలో సోమవారం వైఎస్సార్ క్రాంతిపథం(సెర్ప్) ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన వైఎస్సార్ ఆసరా సంబరాలు జరిగాయి. భారీగా హాజరైన మహిళలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. మహిళలు అభివృద్ధి చెందితే వారి కుటుంబాలు ఆర్థిక అభ్యున్నతి చెందుతాయన్నారు. మహిళా చైతన్యంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతోందన్నారు. విద్యకు ప్రథమస్థానం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు దోచుకతిన్నారని, నేడు పారదర్శకంగా పథకాలు అర్హులందరికీ అందుతున్నాయన్నారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, చేయూత, సున్నావడ్డీ, కాపునేస్తం, కల్యాణమస్తు, ఇళ్ల పట్టాలు అక్కా, చెల్లెమ్మ పేరుతోనే అందజేస్తున్నామన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలకు 50 శాతం నామినేటెడ్ పోస్టులను అందించామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అన్నారు. మండల కేంద్రమైన మందసను గత పాలకులు నిర్లక్ష్యం చేశారని, ఇప్పుడు అభివృద్ధి ఫలాలు దర్శనమిస్తున్నాయన్నారు. దామోదరసాగరం రిజర్వాయర్ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. కిడ్నీవ్యాధి నివారించడానికి కిడ్నీ రిసెర్చ్ సెంటర్, వైఎస్సార్ సుజలధార ఏర్పాటు చేశామన్నారు. వైఎస్సార్ ఆసరా నిధులను నాలుగు దఫాలుగా రూ.36.65 కోట్లు ఆసరా నిధులు అందజేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. 60 సంవత్సరాల పాలనలో మందసను గౌతు కుటుంబం నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. మండలానికి సంబంధించి 1577 స్వయంశక్తి సంఘాలల్లో 16,638 మంది మహిళలకు రూ.9.16 కోట్ల చెక్కును మహిళలకు అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీలు సీర ప్రసాదరావు, కొర్నాని ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, జిల్లా మహిళా కార్యదర్శి బల్ల లీలాకుమారి, మందస సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కంచిబెహరా, ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ అందాల శేషగిరి, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సాత్ర ఢిల్లేశ్వరరావు, వైఎస్సార్ హెచ్‌యూ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, సచివాలయాల కన్వీనర్ చింతాడ గణపతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్, గిన్ని తిరుపతిరెడ్డి, శానాపతి కిషోర్‌కుమార్, యర్రగుంట్ల కృష్ణమోహన్, సుజాత పండా పాల్గొన్నారు.


కవిటి: మహిళలకు చెక్కు అందజేస్తున్న చైర్‌పర్సన్ పిరియా విజయ


కవిటి: మహిళలతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న చైర్‌పర్సన్ విజయ

## చేతల సీఎం జగన్

- కవిటి ఆసరా సంబరాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కవిటి: చంద్రబాబు గారడీమాటల ముఖ్యమంత్రిగా నిరూపించుకుంటే.. ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో ఆసరా నిధుల్ని విడుదల చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతల ముఖ్యమంత్రిగా నిరూపించుకున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కవిటిలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఆమె మాట్లాడారు. 2014 ఎన్నికల్లో రైతులు, మహిళా సంఘాల సభ్యుల రుణాలను మాఫీ చేస్తానని, బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి ఆడపడుచుల మెడలో తానే వేస్తానని చెప్పి స్వయంశక్తి సంఘాల మహిళల్ని చంద్రబాబు మోసగించారన్నారు. చంద్రబాబు కల్లబొల్లిమాటల్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జన్ని కమలకు ఆసరా చెక్కును అందజేశారు. సీఎం జగన్ చిత్రపటానికి మహిళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, దుక్క లోకేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, ఏఎంసీ వైస్‌చైర్మన్ వై.నీలయ్య, వై.అశోక్, పి.చంద్రశేఖర్, దువ్వు కృష్ణారెడ్డి, పి.నీలాచలం, నర్తు శివాజీ పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి అచ్చెన్నకు నచ్చదు


కోటబొమ్మాళి: మాట్లాడుతున్న పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్. వేదికపై అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్

- ఆసరా సంబరాల్లో పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: మహిళలు అభివృద్ధి చెందడం టీడీపీ నాయకుడు అచ్చెన్నాయుడుకి ఇష్టంలేదని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, ఎమ్మెల్సీ, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. అందుకే మహిళలకు ఆసరా అందకుండా చేశారన్నారు. అచ్చెన్న తప్పుడు ప్రచారంతో 2018లో మహిళలు రుణాలు చెల్లించి రుణమాఫీకి దూరమయ్యారని చెప్పారు. కోటబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు అధ్యక్షత సోమవారం డ్వాక్రా మహిళలతో జరిగిన నాలుగో విడత ఆసరా సంబరాల్లో వారు మాట్లాడారు. 2019 ఎన్నికల ముందు టీడీపీ హయాంలో తీసుకున్న డ్వాక్రా రుణాలు మొత్తం మాఫీ చేస్తామని ప్రతిపక్షనేతగా ఉన్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని చెప్పారు. అయితే జగన్ ప్రకటనను డ్వాక్రా మహిళలెవరూ నమ్మవద్దని, బ్యాంకు రుణాలు తిరిగి చెల్లించాలని అచ్చెన్నాయుడు తప్పుడు ప్రచారం చేయడంతో మహిళలు రుణాలు చెల్లించారన్నారు. దీంతో కోటబొమ్మాళి మండలంలోనే మూడు వేల మంది మహిళలు ఆసరా పథకానికి అనర్హులయ్యారని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా టెక్కలి నియోజకవర్గంలో కనిపించని అచ్చెన్నాయుడు ఎన్నికల ముందు ఏ మొహం పెట్టుకొని గ్రామాలకు వెళ్తున్నారని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో అచ్చెన్న, రామ్మోహన్‌నాయుడు ఓటమి తప్పదన్నారు. మహిళల జీవితాల్లో ఆర్థికాభివృద్ధి సాధించి కొత్త వెలుగులు నింపడానికి, మహిళా సాధికారితే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న ప్రత్యేక కార్యక్రమమే ఆసరా అని వారు అన్నారు. నాలుగు విడతల్లో కోటబొమ్మాళి మండలానికి రూ. 27.75 కోట్లు ఆసరా పథకం ద్వారా మంజూరైనట్టు చెప్పారు. ఒక్క నాలుగో విడతలోనే 1372 స్వయంశక్తి సంఘాల్లోని 4,380 మంది సభ్యులకు రూ.6.83 కోట్లు వారి ఖాతాల్లోకి వేశారన్నారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ చేస్తామని చెప్పి డ్వాక్రా మహిళలు, రైతులను చంద్రబాబు మోసం చేశారన్నారు. జగన్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలను మాఫీ చేశారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీడీపీ నాయకులు లేనిపోని హామీలు ఇస్తారని.. వాటిని ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. రానున్న కాలంలో మరింతగా ఆర్థికాభివృద్ధి జరగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం మహిళతో కలిసి ముఖ్యమంత్రి జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు కె.శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, జేసీఎస్ ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, సర్పంచ్‌లు జి.కేశవరావు, పేడాడ వెంకటరావు, బి.ఎల్లయ్య, బలగ సూర్యారావు, ఎస్.వినోద్, ఏఎంసీ వైస్ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, వెలుగు ఏసీ ఎస్.శ్రీరాములు, ఏపీఎం కె.రాము తదితరులు పాల్గొన్నారు.


కోటబొమ్మాళి: హాజరైన మహిళలు

## క్లుప్తంగా

### కంచిలి చేరిన పాదయాత్ర

కంచిలి: తెలగ కులస్తులను బీసీ కేటగిరీలో చేర్చాలని కోరుతూ ఆ సంఘ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు పల్లంట్ల వెంకట రామారావు ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించిన ఆత్మగౌరవ పాదయాత్ర సోమవారం సాయంత్రం కంచిలి చేరింది. ఇక్కడ వీరిని స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు కలిసి సంఘీభావం తెలియజేశారు. స్థానిక నాయకులు దేశెట్టి దాలిబంధు, ఇండుగు లక్ష్మీనారాయణ, ఇండుగు సీతారాం, అయిధం జయరాం, క్రిష్ణ ఉన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మున్సిపాలిటి పరిధిలోని పలు ప్రాంతాలకు మంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పలాస డివిజన్ ఈఈ జి.ప్రసాదరావు తెలిపారు. పట్టణంలోని 11 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల నేపథ్యంలో గొల్లవీధి, వీకేపేటరోడ్, రత్తకన్నరోడ్డులో ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

### అగ్నికుల క్షత్రియ చైర్మన్‌కు సత్కారం


నాగరాజును సత్కరిస్తున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ తిరుమన నాగరాజును మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన క్యాంపు కార్యాలయంలో సోమవారం సత్కరించారు. ముఖ్య నాయకులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, దున్న సత్యం, పోతనపల్లి హరిప్రసాద్ ఉన్నారు.

### కోటబొమ్మాళిలో కొత్త సర్కిల్ కార్యాలయం ప్రారంభం


సీఐ సూర్యచంద్రమౌళి

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి పోలీస్ స్టేషన్ భవనం మొదటి అంతస్తులో సోమవారం కొత్తగా టెక్కలి రూరల్ సర్కిల్ కార్యాలయ సేవలు ప్రారంభమయ్యాయి. దీంతో రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూర్యచంద్రమౌళి టెక్కలి నుంచి కోటబొమ్మాళికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు టెక్కలి సర్కిల్ కార్యాలయ పరిధిలో నాలుగు మండలాలుండగా సోమవారం నుంచి టెక్కలి పట్టణానికి ఒక టౌన్ సీఐని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు టెక్కలి సీఐ పరిధిలో ఉన్న కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నందిగాం మండలాలను వేరు చేసి కొత్తగా టెక్కలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని విభజించారు. ఈ కొత్త కార్యాలయాన్ని కోటబొమ్మాళి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేశారు. దీంతో కోటబొమ్మాళి ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ మరింత పటిష్టం కానుంది. స్థానిక ఎస్ఐ షేక్ మహ్మద్ అలీతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుతాం

- మున్సిపల్ చైర్మన్ గిరిబాబు


సమస్యలను ప్రస్తావిస్తున్న కౌన్సిలర్ జోగారావు, సభ్యులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో కాలువల్లో చెత్తపేరుకు పోవడానికి, పారిశుద్ధ్య సమస్య ఎక్కువగా కావడానికి ప్లాస్టిక్ కారణమని.. వీటి విక్రయాలను నిషేధించాలని సభ్యులు కోరారు. మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన సాధారణ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ.. సభ్యులందరి ఆమోదంతో ప్లాస్టిక్ విక్రయాలను నిషేధిస్తూ తీర్మానం చేస్తున్నట్టు చెప్పారు. కమిషనర్ నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ విక్రయాలు వినియోగించకుండా ఉక్కుపాదం మోపాలన్నారు. కేటీరోడ్ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. కో-ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడానికి ఎంతమంది అనుమతులు తీసుకున్నారో చెప్పాలన్నారు. కౌన్సిలర్ గుజ్జు జోగారావు మాట్లాడుతూ.. తమ వార్డులో గడప గడప పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు ఇంజినీరింగ్ సిబ్బంది సహకరించకపోవడంతో పనులు జరగడం లేదన్నారు. పలు సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. కమిషనర్ టి.నాగేంద్రకుమార్, వైస్ చైర్మన్లు బోర బుజ్జి, మీసాల సురేష్‌బాబు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ


విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: విద్యాభివృద్ధి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. నువాగడ కాలనీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంజూరైన ట్యాబ్‌లను సోమవారం పంపిణీ చేశారు. వీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గాప్రసాద్ పాఢి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు లడ్డు కేశవపాత్రో, ప్రకాష్ చంద్ర పండా, స్థానిక సర్పంచ్ సబితా గౌమాంగో, మాజీ సర్పంచ్‌లు కొయిరాగౌడో, రమేష్ గౌడో, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఉజ్వల్ గౌడో, రుషి భుయ్యా, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యకు ప్రాధాన్యం**

వజ్రపుకొత్తూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బమ్మిడి మోహన్‌రావు అన్నారు. నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను సోమవారం పంపిణీ చేశారు. విద్యా కమిటీ చైర్మన్ బాడ నాగభూషణ్, ప్రధానోపాధ్యాయుడు అప్పలస్వామి, ఉపాధ్యాయులు కె.సూర్యానారాయణ, కె.ప్రసాద్ ఉన్నారు.

## సామాజిక సేవపై దృష్టి సారించాలి

టెక్కలి: విద్యతో పాటు సామాజిక సేవపై దృష్టి సారించాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, కోశాధికారి టి.నాగరాజు విద్యార్థులను సూచించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చాకిపల్లి గ్రామంలో సోమవారం ప్రత్యేక సేవా శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటడం, వైద్య శిబిరాల నిర్వాహణతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ వి.తవిటయ్య, ఎంపీటీసీ సభ్యురాలు పి.దేవి, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పీవో బి. బలరాం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎస్ఐలకు స్థానచలనం

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా పోలీసు శాఖలో 40 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేశారు. విశాఖ రేంజి కార్యాలయం నుంచి సోమవారం వచ్చిన ఉత్తర్వుల మేరకు ఎస్పీ జీఆర్ రాధిక ప్రకటన విడుదల చేశారు. వీరిలో శ్రీకాకుళం వీఆర్‌లో ఉన్నవారు 26 మంది కాగా ట్రాఫిక్(01), సీసీఎస్(04), డీఎస్‌బీ(03), డీపీటీసీ(01), పీసీఆర్(01), దిశా(01), కాశీబుగ్గ పీఎస్‌ల్లో అటాచ్డ్‌గా కొంతమంది ఉన్నారు. అలాటెడ్, రిపోర్టెడ్‌గా అనకాపల్లి జిల్లా నుంచి నలుగురు, అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి ఇద్దరు, విజయనగరం జిల్లా నుంచి ఒకరు బదిలీపై శ్రీకాకుళం రానున్నారు.

| ఎస్ఐలు | ప్రస్తుతం పనిచేస్తున్న స్థానం | బదిలీపై వెళ్లనున్న స్థానం |
|---|---|---|
| పి.సిద్ధార్థకుమార్ | విజయనగరం జిల్లా | సంతబొమ్మాళి |
| ఎస్‌కె ఖాదర్‌భాషా | కాశీబుగ్గ -1 | పొందూరు |
| ఎల్.చంద్రశేఖర్ | విశాఖపట్నం సిటీ | బారువ |
| బి.అనిల్‌కుమార్ | శ్రీకాకుళం వీఆర్ | మందస |
| ఎం.వెంకటరావు | శ్రీకాకుళం వీఆర్ | కాశీబుగ్గ ఎస్ఐ-2 |

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

- సబ్ కలెక్టర్ స్పందనకు 35 వినతులు


దివ్యాంగుల నుంచి వినతులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, సహాయ కలెక్టర్ రాఘువేంద్ర మీనా

టెక్కలి: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవుల వేణుగోపాల్, మండల అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ తదితరులు కోరారు. ఈ మేరకు టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్‌కు వినతి పత్రాలు అందజేశారు. దివ్యాంగులు తమ సమస్యలను విన్నవించారు. సదరం సర్టిఫికెట్ల మంజూరులో ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని, దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని, తగిన రిజర్వేషన్ కల్పించాలని కోరారు. అలాగే కోటబొమ్మాళి మేజర్ పంచాయతీలో పలు సమస్యలపై సర్పంచ్ కె.సంజీవరావు సబ్‌కలెక్టర్‌కు విన్నవించారు. పట్టణానికి చెందిన అరటికట్ల హేమని, ఎల్.అప్పమ్మ, ఎం.లక్ష్మి, జి.సుకన్య, బి.వేణమ్మ తదితరులు తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని విన్నవించారు. తన భూమికి సంబంధించి సర్వే కోసం పలుమార్లు ఎఫ్‌లైన్ దరఖాస్తు చేసినప్పటికీ తలగాం గ్రామ సచివాలయ సర్వేయర్ స్పందించడం లేదని టెక్కలి గోపినాథపురం వీధికి చెందిన ధవళ రంగబాబు ఫిర్యాదు చేశారు. ఈ వారం స్పందనకు 35 వినతులు వచ్చాయి. ఈ స్పందన విభాగంలో సహాయ కలెక్టర్ రాఘువేంద్ర మీనా ఉన్నారు.

## కంచిలిలో బెంతొరియాల ర్యాలీ


కంచిలి: తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బెంతొరియాలు


టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆదివాసీలు

కంచిలి: కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం మండలాల్లో నివసిస్తున్న బెంతొరియా కులస్తులను ఎస్టీ కేటగిరీలో చేర్చి కులధ్రువపత్రాలను ఇవ్వాలంటూ ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రం కంచిలిలో సోమవారం ర్యాలీ చేశారు. స్థానిక జేఎంజే ఇంగ్లిష్ మీడియం పాఠశాల కూడలి నుంచి మెయిన్‌రోడ్డులో నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఎస్టీ జాబితాలో ఉన్న తమకు కుల సర్టిఫికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖ చేస్తున్న నిర్లక్ష్యంతో తమ పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారిందని వాపోయారు. స్థానిక తహసీల్దార్ ఎస్.హైమావతికి వినతి పత్రం సమర్పించారు. స్థానిక జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి సంఘీభావం తెలియజేశారు. సంఘ ప్రతినిధులు, తలతంపర సర్పంచ్ డాక్టర్ జగబంధు దొళాయి, కవిటి పీఏసీఎస్ అధ్యక్షుడు దేవరాజ్‌సాహు, భరత్‌దొళాయి, రజనీకుమార్ దొళాయి, భైరవి సాహు, గంగాసాహు, బృందావన్ సాహు, మాజీ వైస్ ఎంపిపి భూదేవ్ దొళాయి ఉన్నారు.

**టెక్కలిలో ఆదివాసీల ర్యాలీ**

టెక్కలి: బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో, బీసీ ఏ వడ్డి కులస్తులను ఎస్టీల్లో చేర్చవద్దని కోరుతూ డివిజన్ కేంద్రమైన టెక్కలిలో సోమవారం ఆదివాసీలు ర్యాలీ, ధర్నాలు నిర్వహించారు. పాతజాతీయ రహదారి మీదుగా సబ్ కలెక్టర్ వరకు ర్యాలీ చేశారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఆదివాసీ సంఘాల రాష్ట్ర, జిల్లా సంఘాల ప్రతినిధులు వాబ యోగి, అజారి రామారావు తదితరులు మాట్లాడుతూ.. బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే ఆలోచన విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జి.అప్పన్న, వి.కృష్ణారావు, ఎస్.షణ్ముఖరావు, డి.రాజ్యలక్ష్మి, ఎస్.భాస్కరావు, ఎస్.గణేశ్వర్రావు, ఎ.విజయ, ఎస్.కృష్ణారావు, వి.మాధవరావు ఉన్నారు.

## వేలం దరఖాస్తులను సమర్పించాలి

- డీఎల్‌పీవో ఐ.వి.రమణ


అధికారులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో ఐ.వి.రమణ

టెక్కలి: టెక్కలి, పలాస డివిజన్ పరిధిలోని మేజర్ పంచాయతీలలోని అన్ని రకాల బహిరంగ వేలం పాట దరఖాస్తులన్నీ ఫిబ్రవరి ఆరో తేదీలోగా కార్యాలయానికి సమర్పించాలని టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి.రమణ తెలిపారు. టెక్కలి, పలాస డివిజన్ పరిధిలో మేజర్ పంచాయతీ కార్య నిర్వాహణాధికారులు, జూనియర్ సహాయకులతో సోమవారం డివిజనల్ పంచాయతీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చుల వివరాలపై ఆరా తీశారు. అలాగే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వాహణ సక్రమంగా ఉండాలని లేని పక్షంలో చర్యలు చేపడతామని డీఎల్‌పీవో హెచ్చరించారు. చేతి వృత్తుదారులకు సంబంధించి విశ్వకర్మ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాని సూచించారు. పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వాహణ సక్రమంగా ఉండాలన్నారు.

## సంక్షిప్తంగా...

**నేడు వజ్రపుకొత్తూరులో ఆసరా సంబరాలు**

వజ్రపుకొత్తూరు రూరల్: మండల కేంద్రమైన వజ్రపుకొత్తూరులో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు వైఎస్సార్ ఆసరా సంబరాలను నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయడు, వెలుగు ఏపీఎం జాంబవతి తెలిపారు. మంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొంటారన్నారు.

**నేడు పీఏసీఎస్ భవనం ప్రారంభం**

పలాస/కాశీబుగ్గ: పలాస పీఏసీఎస్ నూతన భవనాన్ని మంగళవారం ఉదయం మంత్రి సీదిరి అప్పలరాజు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు (చిట్టి) కోరారు.

**ఫిజియోథెరపీ సేవలపై ఆరా**

కోటబొమ్మాళి: ఫిజియోథెరపీ సేవలను ప్రత్యేక అవసరాలగల పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సహిత విద్య జిల్లా సమన్వయ కర్త బి.గోవిందరావు అన్నారు. కోటబొమ్మాళిలోని భవిత కేంద్రాన్ని సోమవారం సందర్శించి ఫిజియోథెరపీ సేవలపై ఆరా తీశారు. ఎంఈవో-2 ఎల్.విశ్వప్రతాప్, ఐఈఆర్‌టీ దేవమణి, శరత్‌చంద్రిక, ఫిజియోథెరపిస్టు గేదెల కిరణ్‌కుమార్ ఉన్నారు.

## కులమతాలకు అతీతంగా సుపరిపాలన


మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

ఇచ్ఛాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కులమతాలకు అతీతంగా సుపరిపాలన అందిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల క్రిస్టియన్ మైనారిటీసెల్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ ఆధ్వర్యంలో పాస్టర్‌ఫెలోషిప్ కమిటీ వారు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా అర్చకులు, పాస్టర్లు, ఇమామ్‌లకు గౌరవవేతనం అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ సర్కార్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో బిషప్ కె.అబ్రహం, బిషప్ పి.జాన్‌డేవిడ్, ఎంపీపీ బోర పుష్ప, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ స్టేట్ జాయింట్ సెక్రటరీ పి.విజయ్‌కుమార్, జిల్లా సెక్రటరీ పుల్లెల నాగేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లి తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ క్యాంపెయినర్‌కు అభినందనలు


అమర్‌నాథ్‌రెడ్డిని అభినందిస్తున్న పిరియా విజయ

ఇచ్ఛాపురం: భీమిలిలో ఇటీవల నిర్వహించిన సిద్ధం కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతీ ఇంటినుంచి ఒక స్టార్ కాంపెయినర్ రావాలని ఇచ్చిన పిలుపు మేరకు ప్రొద్దుటూరికి చెందిన రామిరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి సిద్ధమయ్యారు. ఈయన విశాఖ జిల్లా గాజువాకలో ఉంటూ ద్విచక్ర వాహనంపై క్యాంపెయినర్‌గా బయలుదేరారు. విశాఖ నుంచి ఇచ్ఛాపురం పట్టణానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలకు జరిగిన మంచిని వివరిస్తూ చేరుకున్నాడు. రోజుకి మూడు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నట్టు చెప్పారు. సోమవారం ఇచ్ఛాపురం పట్టణం చేరుకున్న అమర్‌నాథ్‌రెడ్డిని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అభినందించారు.

## అ'పూర్వ'కలయిక


ఒకే వేదికపై పూర్వవిద్యార్థులు

పలాస/వజ్రపుకొత్తూరు రూరల్: టెక్కలిపట్నంలోని ఎస్.ఎఫ్.ఎస్ మిషనరీ స్కూల్‌లో 1998-99 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తరువాత ఒకేవేదికపై సోమవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ అలనాటి తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం ఆట పాటలతో సందడి చేస్తు అలరించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. గ్రూపు ఫొటో తీసుకొని మురిసిపోయారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు సంజీవి అప్పారావు, ధర్మారావు, భారతి, మునకాల రమేష్, రాధాకృష్ణ ఉన్నారు.